

# పరమాత్ముని సందేశము

ప్రదీప్ ముఖర్జీ

మానవులకు పరమాత్ముని
సందేశమును అందించిన మానవుడు

## పాఠకుడికి ఆహ్వానం :

ఈ పుస్తకంలోని విషయాన్ని అంగీకరించే స్థితిలోకానీ, వ్యతిరేకించే స్థితిలో కానీ లేకుండా, ఈ పుస్తకాన్ని చదవడం, మరియు 30 రోజులుపాటు సూచనలను అనుసరించడం ద్వారా ఏదైనా అన్వేషించడానికి అంగీకరించి మీ జీవితంలో ఏదైనా మార్పు కలుగుతున్నదా అనేది గమనించడానికి పరమాత్మ పాఠకుడిని ఆహ్వానిస్తున్నాడు.

ఈ పుస్తకాన్ని ఏకధాటిగా (one sitting) చదవడంవల్ల, ఈ పుస్తకం ద్వారా ప్రవహించే శక్తులు మీలోకి ధారణ కావడంవలన ఈ పుస్తకం మీకు బాగా ఉపయోగపడుతుంది. ఇప్పటివరకు మీరు మతగ్రంథాలు ద్వారా, మతం ద్వారా, ఆధ్యాత్మికత ద్వారా, ఆచార్యుల ద్వారా, వారి ప్రతినిధుల ద్వారా భగవంతుడిని తెలుసుకున్నారు.

ఇప్పుడు వీటన్నిటికీ అతీతంగా, విభిన్నంగా, భగవంతుని ద్వారానే భగవంతుని గురించి తెలుసుకునే అవకాశం మీకు వచ్చింది.

ఈ అనుభవం సంతోషకరమైనది కావచ్చు, గొప్ప కనువిప్పు కలిగించేది కావచ్చు, లేదా కలవరపరిచేది కావచ్చు.

ఈ పుస్తకంలో ఉన్న దానిని నమ్మమని ఎవరూ మీకు చెప్పడంలేదు.

మీరు చేసే కార్యక్రమాలని మానుకోమనడం లేదు. కేవలం 30 రోజులపాటు ఈ పుస్తకంలోని సూచనలను పాటించి చూడండి.

## మనిషి యొక్క మూలాన్ని కదిలించే ఒక పుస్తకము

ఇంతకు పూర్వము ఎన్నడు కూడ పరమాత్మునిచేత మానవులకొరకై ఏ పుస్తకమూ రాయబడలేదు. ఎన్నో పురాణాలను, మతాలను, ఆధ్యాత్మికతను, వేదాంతాన్ని, జీవిత పరమార్థాన్ని, మానవ జీవన ప్రయోజనాన్ని దిగ్భ్రాంతికి గురి చేసేలా, మానవులకోసం మునుపెన్నడూ లేని విధంగా పరమాత్మ ద్వారా రచింపబడిన మొదటి పుస్తకము. ప్రతి మనిషి యొక్క మూలాన్ని కదిలించే ఈ పుస్తకం వారికి స్వేచ్ఛనివ్వగలదు. అదేవిధంగా వారిని ఆందోళనకు గురి చేయవచ్చు.

సత్యం మనల్ని విడిపిస్తుంది, మనకి స్వేచ్ఛనిస్తుంది. అంతకంటే ముందు అది మనల్ని చంపి నిర్వీర్యం చేస్తుంది. మానవులు దేనిని పరిశీలించకుండా ఒప్పందాలతో, ఊహలతో మరియు వారి వ్యక్తిగత అనుభవాల ఆధారంగా జీవిస్తారు.

దురదృష్టవశాత్తు వశీకరణలో మానవులు తమ ఐదు జ్ఞానేంద్రియాలతో బాహ్య మరియు అంతర్గత మతపరమైన మరియు ఆధ్యాత్మికత అనుభవాలతో సహా మోసపూరిత వ్యక్తిగత అనుభవాలను నమ్ముతున్నారు.

ఈ పుస్తకం వశీకరణను పొరలు పొరలుగా విచ్ఛిన్నం చేస్తుంది. అనుకూలత మరియు ప్రతికూలత కూడా శక్తులు కోరుకున్నప్పుడల్లా మానవులలో తక్షణమే సృష్టించబడతాయి.

మరి మీరు ఈ పుస్తకాన్ని పూర్తి చేసి మీ జీవితంలోకి తిరిగి వెళితే వశీకరణ మిమ్మల్ని మళ్ళీ చుట్టు ముడుతుంది. కానీ ఇకపై మీరు అలా ఉండలేరు. ఏమీ మారదు కానీ, చాలా మార్పు వస్తుంది.

పాశ్చాత్య దేశాలలో, మీ జీవిత చరమాంకంలో మిమ్మల్ని జడ్జ్ చేసే న్యాయ నిర్ణేతగా దేవుడు చిత్రీకరించబడ్డాడు. తూర్పు దేశాలలో, మీ కోరికలను నెరవేర్చి జనన మరణాల చక్రం నుండి విముక్తి చేసే వ్యక్తిగా చిత్రీకరించబడ్డాడు.

**నిజమైన భగవంతుడు పై రెండూ కాదు.**

ఈ పుస్తకం పరమాత్ముని సందేశం – ఎవరు నిజమైన పరమాత్మ అన్నది తెలియచేస్తుంది. మరియు ఎవరు తననే నిజమైన భగవంతుడిగా చెప్పుకుంటున్నారో, మతాలను, ఆధ్యాత్మికతలను సృష్టిస్తున్నారో బహిర్గతం అవుతుంది. మానవులకు బాధలను కలిగించే అత్యధిక మోసపూరితమైన ఆటను ఈ పుస్తకం తేటతెల్లం చేస్తుంది. విశ్వం యొక్క అంతిమ రహస్యాలను ఈ పుస్తకం బహిర్గతం చేస్తుంది. పరమాత్మతో ఏ విధంగా అనుసంధానం కావాలి, భగవంతుని ఆశీస్సులు ఏ విధంగా పొందాలి అనేది ఈ గ్రంథము వివరిస్తుంది.

**ఇది ఒక :**

**స్వస్థతను కలిగించే గ్రంథము/పుస్తకం**

**నిజాన్ని, సత్యాన్ని తెలిపే పుస్తకం**

**రహస్యాలను తెలిపే పుస్తకం**

**పరిష్కారాన్ని చూపే పుస్తకం**

**విముక్తిని ప్రసాదించే పుస్తకం**

**స్వేచ్ఛను ఇచ్చే పుస్తకం**

ఈ పుస్తకం మీకు ఎన్నో మార్గాల ద్వారా స్వస్థత చేకూర్చగలదు.

ఈ పుస్తకం సత్యాన్ని బహిర్గతం చేస్తుంది.

ఈ పుస్తకం ఇంతకుముందు ఎన్నడూ వినని రహస్యాలను బహిర్గతం చేస్తుంది.

ఈ పుస్తకం మీరు ఎటువంటి పాపాలు చేసినా సరే మరణం తరువాత వాటినుండి విముక్తి లభించడాన్ని తెలియచేస్తుంది.

ఈ పుస్తకం ఈ జన్మని చివరి జన్మగా చేసి మోక్షాన్ని ఇస్తుంది. మరలా ఇంకెప్పుడు మానవ జన్మ ఎత్తాల్సిన అవసరం ఉండదు.

ఈ పుస్తకం నిజమైన స్వేచ్ఛ, అంతిమ స్వేచ్ఛనిచ్చేది. ఎందుకంటే ఎవరు మీకు మార్గదర్శకులో, ఎవరు మీకు స్వస్థతను ఇస్తారో, ఎవరు ఎప్పటికీ మీతో ఉంటారో, ఆ **పరమాత్మ**తో మిమ్మల్ని కలిపే పుస్తకం.

అలఖ్ గాడ్.కామ్

**AlakhGod.com**

ISBN: 978-93-6039-652-7
978-93-6039-652-7

Rs. 200

# గ్రేస్ ఆఫ్ గాడ్

# పరమాత్మ దయ



# <u>కాపీరైట్</u>

**కాపీరైట్ © 2023 ప్రదీప్ ముఖర్జీ**

**సర్వ హక్కులు రిజర్వ్ చేయబడినవి.**

పబ్లిషర్ యొక్క అనుమతి లేకుండా పరమాత్ముని సందేశము అను, ఈ పుస్తకంలో ఏ భాగమును కూడా పునరుత్పత్తి చేయడం, పంపిణీ చేయడం, ట్రాన్స్‌మిట్ చేయడము, ఫోటో కాపీ, రికార్డింగ్ చేయడంగానీ, ఇతర ఎలక్ట్రానిక్ పద్ధతి, జత చేయడం కానీ చేయరాదు (చిన్న చిన్న కొటేషన్లు కాపీరైట్ చట్టం ద్వారా అనుమతించబడ్డ విషయాలు, వాణిజ్య ఉపయోగాలలో పొందుపరచబడ్డవి తప్ప).

**ISBN: 978-93-6039-652-7**

**నిరాకరణ :**

ఈ పుస్తకము మానవుని రచన కాదు. ఇది చెప్పిన మానవునకు ఏమి చేస్తున్నాడో తెలియదు. *పాఠకుని అనుభవం ఉల్లాసంగా కానీ, కళ్లు తెరిపించేదిగా లేక కలవరపరిచేదిగా గాని ఉండవచ్చు.* ఇది రాసిన *మానవుడు చదివినవారిని ఈ పుస్తకంలోని విషయాలను నమ్మమని అడుగుట లేదు. కానీ 30 రోజులపాటు ఈ పుస్తకంలో* ఇచ్చిన *విషయాలను గురించి అన్వేషించండి అని చెప్తున్నారు.*

Published by:

**Dolphin Publisher**
1111, 11th Floor.
B Block, Mondeal Heights, Next to Novatel Hotel
Iskon Circle, Satellite Road, Ahmedabad-380015
AlakhGod@gmail.com

# మార్గదర్శకాలు

ఈ పుస్తకంలో పరమాత్ముడనైన నా శక్తి ఉన్నది. ఈ పుస్తకంలో నేను ఉన్నాను.

ఈ పుస్తకమును గౌరవించకపోయినా ఫర్వాలేదు కానీ అగౌరవ పరచవద్దు.

ఈ పుస్తకం ప్రజలకు నా సందేశం. అంతేకానీ ఈ పుస్తకంలోని సందేశానికి అందించిన మానవునికి ఏ సంబంధమూ లేదు.

పెద్దవారికంటే చిన్న పిల్లలు నన్ను త్వరగా అంగీకరిస్తారు. భక్తి నమ్మకంతో కాదు, కానీ వారికి సంక్లిష్టమైన ఆలోచనా విధానము లేనందున నన్ను-పరమాత్ముని తెలుసుకుంటారు.

మీ క్లిష్టమైన మనసు, నమ్మకాలు నన్ను, అంటే పరమాత్ముని అంగీకరించడానికి అడ్డం వస్తాయి. నేను ఏ విధంగాను మీపై ఒత్తిడి తేను.

పరమాత్ముడనైన నేను, ఇదివరకు నా దూత రాసిన ఏ పుస్తకంలోను లేను.

నా ఈ సందేశాన్ని మనసు విప్పి చదవండి. నేను చెప్పిన సాధనాలను 30 రోజులు ప్రయత్నించండి. ఏమి చూపబడుతుందో చూసి మీరే ఆశ్చర్యపడతారు.

నా సాధనాలను ప్రయత్నించే ముందు మొత్తం పుస్తకం చదవడం ద్వారా దీక్షను పొందడం ఎంతో ముఖ్యం.

ఈ పుస్తకం జిరాక్స్ కాపీలో కానీ, ఫోటో కాపీలో కాని పరమాత్ముడనైన నేను ఉండను.

-----

## ప్రదీప్ ముఖర్జీగారి గురించి

ప్రదీప్ ముఖర్జీగారు మానవాళిని నిజమైన పరమాత్మునితో అనుసంధించడానికి, ఆత్మలు తిరిగి వాటి గృహాలు చేరడానికి మార్గం సుగమం చేయడానికి, ఆత్మలను మాయ నుంచి విడిపించడానికి మానవునిగా జన్మించారు. ఆయన మానవుడు, ఆయనను పరమాత్ముడు తన సందేశం అందరికీ అందజేయడానికి ఎంచుకున్నారు.

ఈ సందేశంలో ఎవరు పరమాత్ముడు, ఎవరు పరమాత్మ కాదు అనేది వివరించబడింది.

ఈ సందేశంలో అతి తేలికగా మనకు మనం ఈ ప్రపంచంలో ఎందుకు మరియు ఎలాగ చిక్కుకున్నామో తెలపబడుతుంది.

ఈ సందేశం ద్వారా ఎవరు అసలు భగవంతుడు, ఎవరు భగవంతుడు కాడు అని తెలిసిన తరువాత మానవునికి మొదటిసారిగా పూర్తి జాగరూకతతో పరమాత్మను ఎంచుకోడానికి, పరమాత్మునితో ఉండడానికి, పరమాత్మునిచేత బాధలు నయం చేయించుకోవడానికి మరియు పరమాత్ముని మార్గదర్శకత్వంలో నడవడానికి అవకాశం ఏర్పడుతుంది.

ఒకప్పుడు హోటల్ గదిలోని నాలుగు గోడల మధ్య చెప్పబడిన సందేశం ఇప్పుడు అందరికీ ఈ పుస్తకం ద్వారా వివరించబడుతుంది.

భగవంతుడు మొదట ప్రదీప్‌గారిని పరమాత్ముని సందేశం ప్రపంచానికి తెలియజేయడానికి ఎన్నుకున్నాడు. తర్వాత ప్రదీప్‌గారి వర్క్‌షాప్స్‌కి వచ్చిన మానవులకు పరమాత్ముడు తనని ఎంపిక చేసుకొనే

అవకాశం ఇచ్చాడు. ఇప్పుడు పరమాత్ముడు ఈ పుస్తకం ద్వారా మానవులు అందరికి పరమాత్ముని ఎంపిక చేసుకునే అవకాశం కలిగిస్తున్నారు.

ఈ సందేశాన్ని అందించడానికి ప్రదీప్‌గారు నిశితంగా, ఓపికగా, నిబద్ధతతో ప్రతి అడుగులో పరమాత్ముడి ఇష్టాన్ని అనుసరించారు.

ఆయన ఎంపిక, నిబద్ధత, ముక్కుసూటితనం, ఏకాగ్రత, నిస్వార్థత, నిరాడంబర ప్రవర్తనవల్ల భగవంతుడిపుడు ప్రదీప్‌గారిలాగా జీవిస్తున్నానని ప్రకటించారు. ప్రదీప్‌గారి వర్క్‌షాప్‌కు వెళ్లినవారు నిజమైన పరమాత్మ ఎవరో మొదటిసారిగా తెలుసుకున్నారు.

ఆయన అందర్నీ ఆహ్వానించేది ఎందుకంటే, మనసు విప్పి ఈ పుస్తకం వదలకుండా చదివి, 30 రోజులు పరమాత్మను తెలుసుకోవడానికి ప్రయత్నించమన్నారు.

-----

# విషయ సూచిక

**పరమాత్ముని సందేశము - ఒకటవ భాగం**

పరిచయము ........................................................ 1

**పరమాత్ముని సందేశము - రెండవ భాగం**

పరమాత్ముని సందేశం ............................................... 7

**పరమాత్ముని సందేశము - మూడవ భాగం**

నలుగురు దేవుళ్ళు ................................................... 9

**పరమాత్ముని సందేశము - నాలుగవ భాగం**

నా ప్రపంచం ....................................................... 13

**పరమాత్ముని సందేశము - ఐదవ భాగం**

శక్తి శరీరాలు ...................................................... 21

**పరమాత్ముని సందేశము - ఆరవ భాగం**

ఆత్మ ............................................................. 29

**పరమాత్ముని సందేశము - ఏడవ భాగం**

మోసం ........................................................... 37

**పరమాత్ముని సందేశము - ఎనిమిదవ భాగం**

శివ .............................................................. 43

**పరమాత్ముని సందేశము - తొమ్మిదవ భాగం**

పరమాత్ముని ఎంపిక ............................................... 45

**పరమాత్ముని సందేశము – పదవ భాగం**


పరమాత్మునితో సంభాషణ ........................................... 51

చిత్రమును హీలింగ్‌కోసం ఉపయోగించుట ......................... 53

పరమాత్ముని మంత్రం (శక్తి పద బంధం)............................ 63

యూట్యూబ్‌లోని పరమాత్మ సందేశములు ........................... 65


-----

# పరమాత్ముని సందేశము - ఒకటవ భాగం

## మానవుని నుండి నిరాకరణ

ఈ పుస్తకము మానవుడు రాయలేదు. ఆ మానవునికి తను ఏమి చేశాడో కూడా నిజంగా తెలియదు. పాఠకుని అనుభవం సంతోషకరంగా లేక కనువిప్పు కలిగేదిగా లేక అలజడి సృష్టించేదిగా వుండవచ్చు. ఈ మానవుడు పాఠకులను ఈ పుస్తకంలో చెప్పిన దానిని నమ్మమనుట లేదు. కానీ 9, 10 భాగాలలో ఇచ్చిన సూచనలను 30 రోజులపాటు అన్వేషించమని అంటున్నాడు.

## పరిచయము

నేను భగవంతుడను (అంటే పరమాత్మను)

నేను ఒక మానవుని శరీరము ద్వారా మాట్లాడుతున్నాను. నేను ఈ విశ్వంలో మొట్టమొదటిసారిగా నా బిడ్డలను తిరిగి ఇంటికి తీసుకెళ్లడానికి వచ్చాను. నా పిల్లలు అంటే ఆత్మలు. కొంతకాలమే నేను మానవులతో కలిసి ఉంటాను.

నేను ఎందుకు వచ్చానంటే నా పిల్లలు నన్ను వదిలి ఈ ప్రపంచంలోకి వచ్చి చిక్కుకుపోయారు. సృష్టి అనే ఆట ఆడడానికి వచ్చారు. ఇప్పుడు తిరిగి వెళ్లిపోవాలనుకున్నారు. కానీ ఈ ప్రపంచాధినేత వాళ్ళను వెనక్కు వెళ్లనివ్వడములేదు. అందుకనే నేను రావలసి వచ్చింది.

ఈ పనికి నేను నా బలం, శక్తి ఉపయోగించదల్చలేదు. ఎందుకంటే అది నా ప్రవృత్తికి సరిపడదు. నేను ఒక భయస్తుడు, బలహీనుడైన మనిషి ద్వారా పని చేసుకుంటున్నాను. అతనికి తన కొరకు ఏమీ సాధించాలని ఆలోచన లేదు. అతనేమీ పవిత్రుడు, దైవ సంబంధమైనవాడు కాదు. అతని భాషా నైపుణ్యం చాలా తక్కువ.

ఈ పుస్తకంలో ఎవరి చిత్రం చూస్తున్నారో అతను నా పని చేస్తున్నాడు. అతని బొమ్మే నా చిత్రం. ఇతను ఏడు సంవత్సరాలుగా నా దూత. ఇతడు నా సందేశాన్ని ప్రజలకు తీసుకువెళ్లి, నా పని పూర్తి చేయడానికి సహాయం చేశాడు.

ఈ మనిషి ఈ పని చేయడానికే పుట్టాడు. దీనిని అతడు తన అరవయ్యవ సంవత్సరంలో మొదలు పెట్టాడు. ఒకప్పుడు అతను నా దూత. కానీ నేనిప్పుడు అతనితో కలిసి వున్నాను. మీరు ఈరోజు చూసే ఇతను మనిషి రూపంలో ఉన్న పరమాత్ముడు.

నేను ప్రజలకు మంచి చేయడానికి రాలేదు లేక వారిని కాపాడడానికి రాలేదు. మనుషులలో వారికి నేను, పరమాత్మ ఇచ్చినది తిరిగి తీసుకెళ్లడానికి వచ్చాను.

నా సందేశము ప్రజలముందు ఉంచినప్పుడు వారు సందేశాన్ని, నా దూతను అంగీకరించలేదు. ఎందుకంటే నా దూతలో అధికారం కానీ, నైపుణ్యం కానీ, విశ్వసనీయతగాని, చమత్కారాలు, మహిమలు చూపడంగాని లేకపోవడమే ఇందుకు కారణం.

నా సందేశం మిగతా మతాలు, గ్రంథాలు, తత్వశాస్త్రం, ఆధ్యాత్మికతలకు విభిన్నం. ఈ సందేశాన్ని ఏ ఋషి కానీ, గురువు కానీ, మహాత్ముడు కానీ, పండితుడు కానీ, సాధువు కానీ, బుద్ధుడు కానీ, పండితుడు కానీ, ఆత్మ సాక్షాత్కారం పొందిన జ్ఞాని కానీ ఇంతవరకు ఎప్పుడూ చెప్పలేదు.

ప్రతివారూ, వారి ప్రభువు – రాజు ఇచ్చిన జ్ఞానాన్ని చిలక పలుకులలాగా మళ్ళీ మళ్ళీ వల్లె వేస్తున్నారు. ఎందుకంటే వారి ప్రభువు కలిగించిన అనుభవాలే వారి అనుభవాలనుకున్నారు.

నా సందేశాన్ని అంగీకరించి, పూర్తిగా అమలు చేయడానికి కేవలం 300 మంది మనుషులు మాత్రమే అవసరం. నా దూతకు (Messenger of God) 300 మందిని చేర్చడానికి ఐదు సంవత్సరాలు పట్టింది. ఎందుకంటే మొత్తం ప్రపంచం దీనికి వ్యతిరేకం.

ఎప్పుడైతే 300 మంది కూడారో, నా పని త్వరగా జరగడం మొదలైంది. తర్వాతి రెండు సంవత్సరాలలో ఈ పనిని మేము పూర్తి చేశాం. ఇప్పుడు అన్ని ఆత్మలకు తిరిగి వారి గృహానికి వెళ్లడానికి మేము తలుపు తెరిచాము. మార్గము సుగమమైనది. మానవులు భూమిపై ఎంతో బాధ మరియు నొప్పి కలిగి ఉన్నారు. కొందరికి ఎక్కువ బాధ మరికొందరికి తక్కువ బాధ. ఈ బాధ, నొప్పి అతనిని ఈ భౌతిక ప్రపంచంలో గొప్ప విజయం, గౌరవం, కీర్తి, పలుకుబడి పొందడానికి దారి చూపిస్తోంది. ఎన్నో రకాలుగా ఆనందం, వినోదం, మత్తు పదార్థాల మత్తులో పడి

తనను తాను పోగొట్టుకుంటున్నాడు. కొందరు దేవుడి ఆశీస్సుల ద్వారా కొంత ఉపశమనం పొందడానికి దేవుళ్ల దగ్గరికి వెళ్తారు. కొన్నిసార్లు గురువులు దగ్గరికి వెళ్లి జన్మరాహిత్యాన్ని, ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందవచ్చునని భావిస్తారు.

మనుషులు ఎప్పుడు కలలు, ఆశలలో జీవిస్తారు. ఎప్పటికైనా మంచి రోజులు వస్తాయని, చివరి శ్వాస వరకు ఆశతో జీవిస్తారు. ఈ ఆశలే వారు జీవించడానికి సహకరిస్తాయి.

నా ఈ సందేశంతో ఎందుకు మానవాళి బాధ, దుఃఖం నుంచి బయటకు రాలేకపోతున్నారో తెలుస్తుంది. మీకు ఎందుకు దేవుళ్ళు మీ బాధ దుఃఖం తీర్చలేకపోతున్నారో తెలుస్తుంది. మరియు ఆధ్యాత్మికత ఎందుకు ఈ దుఃఖం, బాధ నుండి విముక్తి కల్గించలేదో తెలుస్తుంది.

నమ్మకంతో, తమను తాము సమర్పించుకోవడంతో, ఆత్మ సమర్పణం భక్తివల్ల భగవంతుని చేరుతారని మానవులకు చెప్పబడింది.

**నేను పరమాత్మను**, నాతో కనెక్ట్ అవ్వమని చెబుతున్నాను. నాకు నమ్మకం, ఆత్మ సమర్పణం భక్తి అక్కరలేదు. నా దూతలో ఇవి ఏవీ లేవు. అతను నాకోసం పని చేస్తూ కూడా ఎప్పుడు అపనమ్మకం, శంకలతోనే ఉండేవాడు. అతను నన్ను అత్యున్నతమైన భగవంతుడుగా ఒప్పుకోలేదు. అయినా నన్ను ఎంచుకుని, నా సందేశాలను, సూచనలను పూర్తిగా అనుసరించాడు.

నన్ను ఎన్నుకొని నాతో ఉంటే చాలు. మీరు ఇప్పుడు చూస్తున్న చిత్రం (Photo)లో నేను, మీ పరమాత్మను మానవులకు కనపడతాను. సరే మీరు నేను చెప్పేది నమ్మకపోతే ఫర్వాలేదు కానీ నా యీ చిత్ర పటాన్ని అవమానించకండి.

మీరు మీ నొప్పి, బాధ, దుఃఖం ఈ చిత్రంతో చెప్పుకోండి. నేను మీకు ఊరట కలిగిస్తాను. మీ గాయాలను నయం చేస్తాను.

-----

# పరమాత్ముని సందేశము - రెండవ భాగం

## పరమాత్ముని సందేశము

ఈ సందేశం యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే మీరేవిధంగా మోసగించబడ్డారు, తప్పుడు మార్గంలో నడిపించబడుతున్నారు, తప్పు సూచనలను ఎంచుకుంటున్నారు అనేది చెప్పడానికి. ఇది తెలుసుకోవాలంటే ముందు మీరు నలుగురు దేవుళ్ల గురించి తెలుసుకోవాలి.

మీరు నేను చెప్పేది నమ్మనక్కర్లేదు, ఆమోదించనక్కరలేదు. ఎందుకంటే నేను ఎవరో మీకు తెలియదు. మనుషుల మనస్సు ఏదైనా చదివిన, విన్న అది నమ్మాలా వద్దా అనే ముగింపును కోరుకుంటుంది.

ముందుగా మీ మనసుకు నేను చెప్పేది అర్థం లేనిదిగా అనిపించవచ్చు. నేను చెప్పింది నమ్మకపోవచ్చు. కానీ నా దయ (పరమాత్ముని కృప), పెరగడంచేత మీ చేతనత్వం పెరిగి నేను చెప్పేది మీకు స్పష్టంగా అర్థం అవుతుంది.

మీకు తెలిసిన ప్రతిదానితో నా సందేశాలు సారూప్యత కలిగి ఉండవు. ఈ సారూప్యత లేకపోవడానికి కారణం నేను పరమాత్మను, మీతో ఇంతవరకు ఎప్పుడూ ప్రత్యక్షంగా మాట్లాడకపోవడమే.

నా సందేశము మీకు తెలిసిన జ్ఞానం, అనుభవం, అవగాహనతో కలవదు. ఎందుకంటే ఈ మీ అనుభవం, అవగాహన, జ్ఞానం అంతా

15,000 సంవత్సరాలనుంచి పద్ధతిగా చేసిన మోసం. ఒకే ఒక్క ప్రయోజనాన్ని ఆశించి చేసింది. అది ఏమిటంటే నేను మీ పరమాత్మను, మీ ముందుకు వచ్చినప్పుడు మీరు పరమాత్మనైన నన్ను నమ్మకుండా ఉండడానికి.

ఒకసారి మీరు నా సందేశం చదివాక మీరు నన్ను ఎన్నుకోవాలో, మీ పూర్వ పద్ధతిలో ఉండాలో నిర్ణయించుకోవచ్చు.

నేను మీకు, మీరు నాతో ఎలా అనుసంధానం అవ్వాలో, నాచేత మీరు ఏ విధంగా బాధ, నొప్పి తగ్గించుకోగలరో చెప్తాను. మీరు ఏ విధంగా వశీకరణ (Hypnosis)లో ఉన్నారో, ఆ వశీకరణవల్ల ఎవరు లాభం పొందుతారో చెప్తాను. ఈ విశ్వంలోని మీరెన్నడూ వినని రహస్యాలను కూడా చెప్తాను.

-----

# పరమాత్ముని మంత్రం

**(శక్తిపదబంధం)**

నాతో–పరమాత్మునితో కనెక్ట్ అవ్వడానికి ఈ పుస్తకంలో ఇవ్వబడిన చిత్రంలోని మానవుడి ముఖం చూడటం లేక నేను ఇచ్చిన మంత్రం స్మరించడం చేయాలి. ఈ మంత్రం చేయటానికి రెండు నిమిషాలు పడుతుంది. దీన్ని రోజూ ఒకసారి చేయాలి.

ఈ మంత్రం మిమ్మల్ని నాతో–పరమాత్మతో కనెక్ట్ చేయడమే కాక మీ కర్మను తటస్థీకరిస్తుంది. ఈ మంత్రం నిన్ను హీల్ చేసి నీ జీవితంలో సుఖం, శాంతి కలిగిస్తుంది. ఈ మంత్రం సంస్కృతం, ఇంగ్లీష్‌లో ఉంది. ఒక వీడియో కాల్‌తో 20 నిమిషాలలో మంత్రాన్ని గ్రహించవచ్చు.

**మంత్రాన్ని పొందడానికి :**

ఈ మంత్రం రెండు విధములుగా పొందవచ్చు.

1. మీ స్మార్ట్ ఫోన్ ద్వారా దిగువ ఇవ్వబడిన క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలి.

2. AlakhGod@.com. కు ఈమెయిల్ ద్వారా అభ్యర్థన (request) పంపాలి.

ఈ క్రింది వివరాలు పొందుపర్చండి

- మీకు మంత్రం సంస్కృతంలో కావాలా ఇంగ్లీష్‌లో కావాలా.
- మీతో మాట్లాడవలసిన భాష ఇంగ్లీషు/హిందీనా
- మీరు ఉండు పట్టణం, దేశం.

మీకు వివరాలు– ‘‘వీడియో కాల్ ద్వారా ఎలా మంత్రం స్వీకరించాలో’’ సూచించబడతాయి.

# యూట్యూబ్‌లోని పరమాత్మ సందేశములు

యూట్యూబ్‌లో ప్రస్తుతం ప్రదీప్ సర్ యొక్క బహుళ ముఖాముఖి చర్చలు (Zoom Meetings) మరియు ప్రసంగాలు పోస్ట్ చేయబడినవి. పుస్తకం చదివిన తరువాత మీ మనసులో తలెత్తడానికి అవకాశం ఉన్న అనేకానేక ప్రశ్నలకు ఇవి సమాధానం ఇస్తాయి.

ఈ వీడియోల ద్వారా లోతైన స్వస్థత (Deep Healing) మరియు ఓదార్పు కూడా కలుగుతుంది. వీటివల్ల సహజమైన విశ్రాంతి, నిశ్శబ్ద స్థితి, ప్రశాంతత కలుగుతుంది. గాఢ నిద్రలోకి కూడా జారుకుంటారు. పరమాత్మ యొక్క ఛానల్‌ని పొందడానికి ఈ క్రింది క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు. మరియు తరువాత వచ్చే లైవ్ వీడియోలకు సంబంధించిన ప్రకటనలను పొందాలనుకొంటే బెల్ ఐకాన్‌ను ట్యాప్ చేయవచ్చును.

Scan for YouTube

ఈ పుస్తకంలోని అంశాలపట్ల మీ హృదయం స్పందించినట్లయితే, ఈ పుస్తకం గురించి మీరు ఇతరులకు తెలియచెయ్యండి.

సోషల్ మీడియాలో జాయిన్ అవ్వండి.

| | | |
|---|---|---|
| సౌండ్ క్లౌడ్ | – | https://soundcloud.com/AlakhGod |
| ఇన్‌స్టాగ్రామ్ | – | https://instagram.com/AlakhGod |
| ఫేస్‌బుక్ | – | https://facebook.com/AlakhGod |
| X (ట్విట్టర్) | – | https://twitter.com/AlakhGod |
| పిన్‌టరెస్ట్ | - | https://www.pinterest.com/alakhgod |
| డెయిలీ మోషన్ | - | https://www.dailymotion.com/alakhgod |

-----